## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మల్లాహు తఆలా ప్రథమ కుమారుడు, సయ్యిద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి మనుమడు, హజ్రత్ నవాబ్ ముబారక బేగం రజి నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి గారి మనుమడు, హుజూర్ పుర్‌యూర్ అయ్యదహుఅల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి మామయ్య కుమారుడు మిర్జా అనస్ అహ్మద్ గారి సద్గుణముల ప్రస్థావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.12.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ (ఇంగ్లాండ్)లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలస్ రహ్మహుల్లాహు తఆలా ప్రథమ కుమారులైన మిర్జా అనస్ అహ్మద్ గారు మొన్న మొన్ననే రబ్వాలో 81 సం॥ల వయసులో మృతి చెందినారు. اناللهوانااليهراجعون. వీరు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు గారి మనుమలలో అందరి కంటే పెద్ద మనుమడు. హజ్రత్ నవాబ్ ముబారక బేగం గారు, నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారికి మనుమడు కూడ. ఈ విధంగా వీరు నాకు మమాయ్య కుమారులు అవుతారు. వారు ప్రాథమిక విద్య ఖాదియాన్‌లో పొందిరి. అనంతరం రబ్వాలో పూర్తి చేసిరి. తదుపరి పంజాబ్ యూనివర్సిటి నుండి ఎమ్.ఏ. లో ఉత్తీర్ణులైరి. కొంత కాలం అక్కడ కాలెజ్‌లో సేవలందించిరి. మరల ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి నుండి ఎమ్.ఏ. చేసిరి. 1955 సం॥లో వారు జీవితమును సమర్పించిరి. 1962 సం॥లో ఆచరణ మైదానములో అడుగిడిరి. చాలా కష్టపడుతు వివిధ శాఖలలో పని చేసిరి. ఎంతో ఆసక్తి, ఉత్సాహము, శ్రమతో పని చేసేవారు. హదీస్ విద్య, ఫల్సఫ, ఆంగ్ల సాహిత్యములో వారు ఎంతో నైపుణ్యత పొందిరి. హదీస్‌తో ప్రత్యేక ఆసక్తి యుండెను. తమ స్వంత ఆసక్తితో ప్రారంభ బోధన గౌ॥ మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ గారితో పొందిరి. వారి స్వంత ఇంట్లో కూడ చాలా పెద్ద మంచి గ్రంథాలయముండెను. అరుదైన పుస్తకములు వారి వద్ద లభించేవి. పఠనము పట్ల ఎంతో ఆసక్తి యుండెను. ఏ విభాగము గురించి అయినను ఏ విద్యార్థి వచ్చినా అతనికి చాలా మంచి విలువైన అవగాహన అందించేవారు. హదీస్ గురించి చాలా ముఖ్యమైన ప్రాథమిక అవగాహన కలిగించు పుస్తకములు వారి వద్ద వుండెను. విభిన్న గ్రంథాలయముల నుండి వారు సమకూర్చిరి.

అనంతరం 1955లో జీవితము సమర్పించినప్పడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు వారి గురించి ప్రస్తావించిరి. నేను జమాఅత్‌లో జీవితము సమర్పించుట గురించి పిలుపు ఇచ్చిన తర్వాత నాకు మూడు వినతి పత్రములు అందినవి. ఒకటి నా మనుమడు అనగా నా కుమారుడైన మిర్జా నాసిర్ అహ్మద్ కుమారుడు మిర్జా అనస్ అహ్మద్. తన ఉద్దేశమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా అతణ్ణి అనుగ్రహించుగాక! నేను న్యాయ విద్య అభ్యసించి జీవితమును సమర్పించాలని భావించితిని. కాని మీకు ఇష్టమున్న చోట మీరు నన్ను నియమించండి నేను సిద్ధముగా వున్నాను. అల్లాహ్ తఆలా కృపానుసారము 56 సం॥లు జమాఅత్ వివిధ కార్యాలయములలో సేలందించుటకు

అనుగ్రహము పొందిరి. మొదటి సారి వారు తాలీలముల్ ఇస్లాం కాలెజ్‌లో లెక్చరర్‌గా నియమించబడిరి. 1975 సం॥లో నాయిబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ అనంతరం ఎడీషనల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ గా నియమించబడిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మనకు ప్రైవేట్ కార్యదర్శిగా కూడ పని చేసిరి. జామిఅ అహ్మదియ్య అడ్మినిస్ట్రేటర్‌గా కూడ వారు సేలవందించు అనుగ్రహము పొందిరి. కొన్ని సం॥లు నాజిర్ తాలీమ్‌గా కూడ వుండిరి. నాయిబ్ నాజిర్ దీవాన్‌గా కూడ వుండిరి. ప్రస్తుతం తహ్‌రీకె జదీద్‌లో వకీలుత్తస్నీఫ్ పదవిలో వుండిరి. 1997లో వారు పదవి విరమణ పొందిరి. కాని తుది శ్వాస వరకు సేవలందించు అనుగ్రహహము పొందిరి. కేంద్ర ఖుద్దాముల్ అహ్మదియ్య, అన్సారుల్లాహ్‌లో కూడ వివిధ సేవలందించు అనుగ్రహము పొందిరి. బరాహీనె అహ్మదియ్య, మహ్‌మూద్ కీ ఆమీన్ ఇంగ్ల అనువాదము చేసిరి. అవి ముద్రించబడినవి కూడ. ప్రస్తుతం వారు సుర్మ చశమ్ ఆరియా, ఇజాల ఔహమ్ అంగ్ల పరిశీన చేయుచుండిరి. నాసిర్ ఫౌండేషన్ తరపున ప్రారంభించబడిన మన పాఠశాలలకు ఛైర్మన్ కూడ వుండిరి. మజ్లిస్ ఇఫ్తాకు సభ్యులుగా వుండిరి. నూర్ ఫౌండేషన్ బోర్డ్‌లో సభ్యులుగా వుండిరి. ముద్రించబడుచున్న హదీసు పుస్తకములను అనువదించి, విశ్లేషణ వ్రాయుచుండిరి. ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌ను ఉర్దు భాషలో వీరు అనువదించుచుండిరి.

వారి అల్లుడు మిర్జా వహీద్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఒక సారి నేను సమర్‌ఖంద్, బుఖారాకు వెళ్ళుచుంటిని. నీవు అక్కడికి వెళ్ళుచున్నచో ఇమామ్ బుఖారి సమాధిని కూడ సందర్శించు, అక్కడ నా తరపున దుఆ, సలాం తెలుపుము అని మిర్జా అనస్ అహ్మద్ గారు తెలిపిరి. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనములను సమకూర్చి మనకందించినందున వారి కొరము మనము దుఆ చేయవలెను, సలాం తెలుపవలెను.

డా॥ నూరి గారిట్లనిరి. వారికి అప్పగించిన పనిని చాలా శ్రద్ధతో పూర్తి చేసేవారు. ఎంతో కష్టపడి, పూర్తి శ్రమతో, ఉత్సాహముతో తమ పనిని పూర్తి చేసేవారు. అనారోగ్యముతో వున్నను గంటల కొద్ది ల్యాప్ టాప్ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిపస్సలాం పుస్తకములను అనువందించుచుండగా నేను వారిని చూసినాను. వర్తమాన ఖలీఫా నాకు అప్పగించిన పనిని అల్లాహ్ తఆలా సహాయ సహాకారముతో పూర్తి చేయాలనేదే నా కోరిక అని వారనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాల సంఘటనలను వారెంత ఆసక్తి, ఉత్సాహముతో తెలుపేవారనగా వినవారు ఆశ్చర్యచకితులయ్యేవారు. సంఘటనలను తెలుపే సమయమున వారి కనులు తడిసపోయేవి, ధ్వనిలో ఒక రకమైన దుఖము కనిపించేది. అన్ని రకాల ఇబ్బందులలో వారు ఎంతో సాహసము పాటించి ధైర్యమును ప్రదర్శించిరి. ధైర్యముతో ప్రతి ఇబ్బందిని ఎదుర్కొనేవారు. తమ అనారోగ్యము వలన వారు చాయె కప్ప స్వయంగా లేపలేక పోయేవారు, పరుపులో కదల లేకపోయేవారు. అయినను తమ పనిని వారు కొనసాగించిరి. ఎంతో శ్రమతో తమ బాధ్యతను నిర్వరించిరి. ఎన్నడు ఫిర్యాదు చేయలేదు. అల్లాహ్ తఆలా ప్రీతినే కొరుకునేవారు.

మీర్ దావూద్ అహ్మద్ గారి కుమార్తె నుద్రత్ ఇట్లనిరి. నా కుమార్తె వివాహము సందర్భమున ఏర్పాట్లను పరిశీలించడానికి నేను టెంట్ లోకొనికి ప్రవేశించగా అక్కడ అనస్ సోదరులు కూర్చొని

ఏడ్చుచుండిరి. ఇక్కడికి మీరు ఇంత తొందరగా ఎందుకు వచ్చినారని నేను ఆశ్చర్యపడి అడిగితిని. నన్ను చూచి వారిట్లనిరి. నేడు నాకు మీ తండ్రి మీర్ దావూద్ అహ్మద్ గారు చాలా గుర్తుకొచ్చుచున్నారు. అందుకే నేను ఇక్కడికి వచ్చి దుఆ చేయుచున్నాను.

వారి అక్కయ్య కుమారుడు ఆమిర్ ఇట్లనిరి. ఆనందము, దుఖములో ప్రేమించు ఒక తండ్రి వలె వెన్నంటే వుండిరి. ప్రతి కుటుంబములో ఒడుదొడుకుల వుంటాయి. కాని జరగనట్లే వారు క్షమించేవారు. మంచి మాట చెప్పినందుకు ఎదుటి వ్యక్తి బాధ పడ్డాడని భావించినచో స్వయంగా క్షమాపణ కోరేవారు.

మునీరుద్దీన్ షంస్ ఎడీష్నల్ వకీలుత్తస్నీఫ్ ఇట్లనిరి. వారు ఎల్లప్పుడు ప్రేమించు, సహాయకులుగా వుండేవారు. అనారోగ్యములో ఎంత పని చేయగిలిగితే అంత చేయాలని వారు ఎక్కువ పని అడిగేవారు. ఖిలాఫత్ అనన్య ప్రేమ, విధేయత కలిగివుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని పుస్తములను అంగ్లములో అనువదించుటకు వారు అనుపమాన సేవలందించిరి. వాస్తవానికి వారొక విద్వాంసులు. చాలా లోతైన విద్య కలిగివుండిరి. వారిని జమాఅత్ కోల్పోయినది. అల్లాహ్ తఆలా మరికొందరి విద్యావంతులను అందించుగాక! ముబల్లిఘీన్లను చాలా గౌరవించేవారని, విద్యాపరంగా వారికి మార్గదర్శకాలు అందించేవారని ప్రతి ఒక్కరు వ్రాసినారు.

హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారిట్లనిరి. మియా గారు విభిన్న గుణములు కలగివుండిరి. దైవభీతి, పవిత్ర ఖుర్ఆన్ పట్ల ప్రేమ, నిరాడంబరత, వినయము, ప్రేమానురాగము వారి ప్రత్యేక గుణములు. హుఖూఖుల్లాహ్‌తో పాటు ప్రజా సేవకు కూడ వారు ప్రాధాన్యతనిచ్చేవారు. పేదలు, పీడితులకు సహాయము చేసేవారు. అవసరముండి వచ్చిన వారిని ఒట్టి చేతులతో పంపించే వారు కాదు. చాలా గొప్ప విద్వాంసులు. విద్య పట్ల చాలా ఆసక్తి వుండెను. ఇందుకు వారు చాలా కష్టపడిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించుటను వారు మొదటి సారి 15,16 సం॥ల వయసులో పూర్తి చేసిరి. ఎంతో ఖర్చు పెట్టి తమ గ్రంథాలయములో హదీసు పుస్తకములను వారు తమ వద్ద సమకూర్చుకొనిరి. వారి గ్రంథాలయములో చాలా విలువైన పుస్తకములు గలవు. కనుక వారి స్వంత గ్రంథాలయము చాలా నిరుపమానమైనది. హదీస్ విద్య పట్ల వారికెంత ఆసక్తి వుండెననగా ఇల్మురిజాల్, హదీస్ విద్య నియమములను గురించి కూడ వారు పుస్తకములు తెప్పించుకొనిరి. రమజాన్ మసాములో వారు హదీస్ పాఠము చెప్పినప్పడు వారికి హదీస్‌తో గల ప్రేమ స్పష్టంగా కనిపించేది. చాలా మంచిగా సన్నద్ధమై పాఠము చెప్పేవారు. వారు రసూలుల్లాహ్ సల్లం జీవిత చరిత్రలోని విభిన్న కోణాలను తెలిపేవారు. ఇందులో చాలా అరుదైన అంశములను వారు ప్రస్తావించేవారు.

జల్స సాలానా రబ్వాలో కూడ వారు చాలా సంవత్సరములు ఉపన్యాము చేయు అనుగ్రహము పొందిరి.

డా॥ ఇఫ్తిఖారుద్దీన్ అయాజ్ లండన్ నుండి ఇట్లు వ్రాసిరి. వారు నిజమైన జీవిత సమర్పితులు. కార్యాలయమునకు రావడంను వీడలేదు. ముద్రణ, అనువాద పనులలో తుదిశ్వాస వరకు పని చేశారు. చాలా శ్రద్ధతతో అనువాదము చేసేవారు. సరియైన పదములు, సామెతలను వెతుకుటకు కొన్ని కొన్ని రోజులు కష్టపడేవారు. విధేయత విషయములో చాలా గొప్ప స్థాయి కలిగువుండిరి.

ఖాలిద్ రష్యన్ డెస్క్ లండన్ గారిట్లు వ్రాసిరి. మియా గారి గురించి నేను ఆలోచించినప్పుడల్లా నాకు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసు "ఉత్లుబుల్ ఇల్మ మినల్‌మహద్ది ఇలల్లహ్ద్" కి సరితూగేలా వారు కనిపించేవారు. వివిధ విద్యలు నేర్చుకొను ఆసక్తి మియా గారిలో చాలా వుండేది. క్రొత్త విషయమును తెలుసుకొనుటకు ఏ మాత్రం వెనుకడుగు వేసేవారు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులు వారి ఇష్టమైన అంశము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఖిలాఫత్ పట్ల మహా గొప్ప సంబంధము కలిగివుండిరని చాలా మంది వ్రాసిరి. ఇందులో అతిశయోక్తి ఏమియును లేదు. దీనిని మించి వారు సంబంధము కలిగివుండిరి. తమ ప్రతి కర్మము, ఆచరణతో వారు దీనిని చేసి నిరూపించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె నన్ను అమీర్ మఖామి, నాజిర్ ఆలాగా నియమించినప్పడు కూడ వారు ఖిలాఫత్ విధేయత వలన సంపూర్ణ రీతిలో అమీర్‌నకు విధేయత వహించిరి, చాలా గౌరవించిరి. వాస్తవానికి నేను వారి కంటే 13,14 సం॥లు వయసులో చిన్న. అప్పడు కూడ వారు పూర్తి విధేయత వహించినారు. ఖిలాఫత్ తర్వాత కూడ సదా విశ్వసనీయత, వినమ్రతను చూపించిరి. విధేయతలో పూర్తిగా ఆదర్శముగా నిలిచిరి.

అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభమును పొందుటకు వారు వ్యక్తపరచిన తమ కోరికను కూడ అల్లాహ్ తఆలా నెరవేర్చుగాక! తమ ప్రియులలో వారికి స్థానము కల్పించుగాక! వారి సంతానము కూడ ఖిలాఫత్ పట్ల ప్రత్యేక అనుబంధము కలిగివుండుగాక! గా॥ మిర్జా గులాం అహ్మద్ గారు మృతి చెందినప్పడు వారు స్వప్నములో ఇట్లు చూచిరి. మియా గారు మృతి చెందినప్పడు నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఖుర్షీద్ సోదరులు, మియా అహ్మద్ సోదరులు అల్లాహ్ వద్దకు చేరిరి. వారు ఆన్‌హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలిసిరి. అప్పడు నేను కూడ ఇలాగే భేటి కావాలని నా మనసులో కోరిక కలిగెను. నన్ను నీ వద్దకు పిలచుకో అని నేను అల్లాహ్‌ను కోరితిని. నువ్వు తర్వాత రా అని అల్లాహ్ తఆలా నాకు సమాధానమిచ్చెను. ఈ విధంగా అల్లాహ్ తఆలా వారికి తమ సామీప్యములో స్థానమిచ్చెను. వారు క్షమించబడ్డట్లు కూడ సమాచారమందించెను. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుచు పోవుగాక!. వారి సంతానము కూడ మంచి పుణ్యవంతులగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................